


PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:30 ఎడిటర్: రాపోలు లింగస్వామి 30 -09 -2026 బుధవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## శివుడు రాముడి మధ్య రాజకీయ విభజనా?..

### రేవంత్ వ్యాఖ్యలకు కేంద్రమంత్రి కౌంటర్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీలో ఒక మీడియా కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదంగా మారాయి.హిందూ దేవుళ్లైన రాముడు ధనికుల దేవుడు.శివుడు పేదల దేవుడు అని ఆయన చేసిన కామెంట్లపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. ముఖ్యంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. సీఎం రేవంత్ రెడ్డి ఆ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎప్పుడూ 'జై శ్రీరామ్' అని అంటారు తప్ప 'హరహర మహాదేవ్' అని ఎందుకు అనరని ప్రశ్నించారు. దక్షిణాది వాళ్లం ద్రావిడులం, శివ భక్తులం కాగా ఉత్తరాది వాళ్లు ఆర్యులు, రామ భక్తులని అన్నారు. శివుడు పేదల దేవుడు, రాముడు సంపన్నుల దేవుడు అని చెప్పి బీజేపీని ధనవంతుల పార్టీగా వర్ణించారు. బీజేపీ రాముడిని చోరీ చేసిందని కూడా ఆయన అన్నారు.ఈ వ్యాఖ్యలపై బండి సంజయ్ ఎక్స్‌లో పోస్టు చేస్తూ తీవ్రంగా స్పందించారు. ఒకప్పుడు ముస్లిం అంటే కాంగ్రెస్ అని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రాముడు, శివుడి మధ్య రాజకీయ విభజన గీతలు గీస్తు



న్నారని ఆరోపించారు. వేములవాడలో దక్షిణ కాశీ, భద్రాచలంలో దక్షిణ అయోధ్య ఉన్న తెలంగాణకుముఖ్యమంత్రిగా ఉంటూ దేవుళ్లను ఉత్తర-దక్షిణంగా విభజించడం సరికా దని ఆయన అన్నారు.శివుడు హాలాహలా న్ని సేవించి నీలకం ఠుడయ్యా డని, కాంగ్రెస్ పార్టీ మాత్రం కులం ,ప్రాంతం,ఇప్పు డు దేవుళ్ల మధ్య విభజనలను సృష్టిస్తూ హాలాహలం తయారు చేస్తోందని విమర్శించారు. ప్రధా ని మోదీ వారణాసికి ప్రాతిని ధ్యం వహిస్తున్నారని,అక్కడ కాశీ విశ్వనాథుడు అంటే శివుడే ఉన్నాడని గుర్తు చేశారు. స్వాతం త్ర్యం వచ్చిన తర్వాత వేములవా డ శ్రీ రాజ రాజేశ్వర స్వామిని సందర్శించిన మొదటి ప్రధాని మోదీనేనని ఆయన పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ ప్రాంతానికి చెందినవారని, అక్కడ మన్యంకొండ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం 'హరిహర క్షేత్రం'గా పిలవబడుతుందని బండి సంజయ్ చెప్పారు. ఇది హరి, హరుల ఐక్యతకు ప్రతీక అని,కానీ రాజకీయాల కోసం వాళ్లను వేరు చేయాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో దేవుళ్ల సాక్షిగా ప్రమాణాలు చేసి ఓట్లు తీసుకున్నారని, ఇప్పుడు అదే దేవుళ్లను విభజనకు వాడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు.

## తెలంగాణకు అమిత్ షా..



అక్టోబర్ 4న మెదక్ పర్యటన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తెలంగాణలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైంది. అక్టోబర్ 4వ తేదీన మెదక్ జిల్లాకు అమిత్ షా రానున్నారు. తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లిలో ఆముల్ కంపెనీ ఏర్పాటు చేస్తున్న మిల్క్ బల్క్ యూనిట్ నిర్మాణానికి భూమిపూజ చేయనున్నారు.5 లక్షల లీటర్ల కెపాసిటీతో మిల్క్ బల్క్ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ కార్యక్రమం అనంతరం రైతు బహిరంగ సభలో పాల్గొని అమిత్ షా ప్రసంగించనున్నారు. అమిత్ షా మెదక్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు..

## తుపాకీ తూటాలకు కృష్ణజింక బలి

నారాయణపేట జిల్లాలో జింకల ను వేటాడి మాంసం తరలిస్తున్న తొమ్మిది మందిని షాద్‌నగర్ పో లీసులు అరెస్టు చేయడం సం చలనం సృష్టించింది. జిల్లాలోని ఊట్కూర్‌కు చెందిన రియాజ్‌తో పాటు హైదరాబాద్,రంగారెడ్డి జిల్లాలకు చెందిన మరో ఎనిమిది మంది నిందితులు ఆదివారం రెండు వాహనాల్లో ఊట్కూర్ మం డలంలోని లక్ష్మీపల్లి అటవీ ప్రాం తానికి వచ్చి కృష్ణజింకను తుపా కీతో వేటాడి చంపారు. అక్కడే జింక తల, కాళ్లు శరీర భాగాలను తొలగించి కేవలం మాంసాన్ని తీసుకొని హైదరాబాద్‌కు బయలుదేరారు. షాద్‌నగర్ సమీపంలోని రాయికల్ టోల్ ప్లాజా దగ్గర



పోలీసుల తనిఖీలో నిందితుల ముఠా పట్టుబడింది. పదమూడు కిలో ల జింక మాంసంతో పాటు ఓ తుపాకీ,19బుల్లెట్లు, స్కార్పియో,ఎనిమిది సెల్‌ఫోన్లు, రెండు టార్చిలైట్లు, కెమెరా, రూ.28, 590 నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమన్ గల్‌అటవీశాఖ సిబ్బందితో పాటు జిల్లా ఫారెస్టు రేంజ్ అధికారి కమాలోద్దీన్,బీట్ అధికారి సం తోష్ సోమవారం నిందితులతో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలిం చారు.9మంది నిందితుల్లో ఎండీ హాజీఉద్దీన్, మీర్ ముఖ్తార్ అలీ, ఎండీ తాజముల్, మీర్‌రాజా అలీఖాన్, ఖుర్రమ్ ఖాన్, సయ్యద్ సల్మాన్ అలీ, ఎండీ అఫ్రోజ్ ఖాన్, ఎండీ అబ్దుల్ అజీజ్, ఎండీ రియాజ్ ఉన్నారు..

## వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి

న్యూఢిల్లీ: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత-ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత-ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఖర్గే హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయడం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క



అన్నారు.అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ వ్యతిరేకించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా అద్దంకి దయాకర్ ప్రస్తావించారు. 'ఢిల్లీలో పెద్ద మోదీ.. గల్లీలో చిన్న మోదీ కేసీఆర్' సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఖర్గేపై దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్‌ఎస్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. కాగా, దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

## 'ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారు'..



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29: 'మేమే ఓట్లని ట్యాంపరింగ్ చేస్తే మాకు 400ఎంపీ సీట్లు వచ్చేవి.కానీ 240సీట్లకు మాత్రమే బీజేపీ పరిమితం అయ్యింది' అని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీని చూసి జనం ఛీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. భారత ప్రజాస్వామ్యాన్ని నవ్వులపాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో 'సర్' అనేది కొత్తది కాదని తెలిపారు. ఈవీఎంలను తీసుకొచ్చిందే రాజీవ్ గాంధీ అని గుర్తుచేశారు. వీవీ ప్యాట్‌లను తీసుకువచ్చింది మోదీ ప్రభుత్వమని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

**గెలవలేక సమస్యలు సృష్టిస్తున్నారు**

కాంగ్రెస్ ముక్త్ భారత్.. రాహుల్ గాంధీతోనే సాధ్యమని బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ వ్యాఖ్యానించారు. పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈసీని వాడుకొని వారికి పదవులు ఇచ్చిందే కాంగ్రెస్ అంటూ దుయ్యబట్టారు. ఎన్నికల్లో గెలవలేక లేనిపోని సమస్యలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పని చేస్తున్నారని విమర్శించారు. రాహుల్‌ను ప్రతిపక్ష పదవి నుంచి తొలగించాలని ధర్మపురి అరవింద్ డిమాండ్ చేశారు.

## సీడబ్ల్యూసీ సమావేశానికి ముందు కీలక నేతలతో రేవంత్‌రెడ్డి..

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) సమావేశానికి ముందు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నేతలతో భేటీ అయ్యారు. రాహుల్‌గాం ధీ, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్,కర్ణాటక సీ ఎండీకే శివకుమార్‌తో అర్థ వంతమైన చర్చలు జరిపినట్లు రేవంత్‌రెడ్డి సోషల్ మీడియా లో తెలిపారు.తెలంగాణ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఆయన



పేర్కొన్నారు. అయితే సీడబ్ల్యూసీ సమావేశంలో దేశానికి సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల వ్యవస్థపై కాంగ్రెస్ వ్యక్తం చేస్తున్న అభ్యంతరాలు, ఎన్నికల జాబితాల అంశంతో పాటు దేశ సామాజిక, ఆర్థిక అభివృ ద్ధికి అవసరమైన వ్యూహాలపైనా చర్చించే అవకాశం ఉందని సీఎం రేవంత్ తెలిపారు.

## సిఎం భద్రతకు 1600 మంది పోలీసులు



సిరిసిల్లలో బుధవారం జరిగే సిఎం సభ భద్రత బందోబస్తులో 1600 మంది పోలీసులు విధులు నిర్వహించనున్నట్లు ఎస్‌పి మహేష్ బి గితె తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటన నేప థ్యంలో మంగళ వారం సిరిసిల్లకు మల్టీజోన్ 1 ఐజిపి చంద్ర శేఖర్‌రెడ్డి, కమలాసన్‌రెడ్డి, సిఎం భద్రత విభాగం ఎస్‌పి చక్రవర్తి, జిల్లా ఎస్‌పి మహేష్ బి గితె, కామారెడ్డి ఎస్‌పి రాజేశ్ చంద్రల సారధ్యంలో భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి సభాస్థలి వరకు సిఎం ప్రయాణించే మార్గంలో రిహార్సల్ నిర్వహించారు. అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పటిష్ట భద్రత చర్యలు చేపడుతున్నట్లు పోలీసులు ప్రకటించారు.

# సంపాదకీయం

## పొదల వెనక పులులు!

కొన్నేళ్లుగా, పదో తరగతి విద్యార్థులూ, ఇంటర్ విద్యార్థులూ, ఆఖరికి ఐఐటీ విద్యార్థులూ, ఆ చదువుల భారం మోయలేక, ముఖ్యంగా పరీక్షల ఒత్తిడిని తట్టుకోలేక, ప్రాణాలు తీసుకుంటున్న వార్తలు చూస్తున్నాం. 2014 నుంచి 2024 వరకు గత పదేళ్ల కాలంలోనే భారతదేశంలో 1 లక్షా, 23వేల కంటే ఎక్కువ మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలే చెబుతున్నాయి. నిన్న మొన్న, బొంబాయి ఐఐటీలో ఒక విద్యార్థి, పరీక్ష హాల్లో కాపీకొడుతూ పట్టుబడడం, తర్వాత ఆత్మహత్య చేసుకోవడం తెలిసిందే. ఈ సంఘటన విన్నాక, గతంలో, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీలో టీచరుగా ఉన్నప్పుడు, పరీక్షల నిర్వహణకు సంబంధించి నా అనుభవాలు కొన్నిటిని చెప్పాలనిపించింది. నా సర్వీసులో, చివరి 7 సంవత్సరాలలో, 'సోషియాలజీ'లో నేను పరీక్షలు ఎలా నిర్వహించేవాణ్నో మాత్రమే చెపుతాను. నేను పాఠాలుచెప్పే ఆప్షనల్ కోర్సులకు, వేరు వేరు సబ్జెక్టులకు సంబంధించిన విద్యార్థులు ప్రతి సంవత్సరమూ, సగటున 80?90 మంది వచ్చేవారు. వాళ్లందరూ, ఇంటర్ పూర్తిచేసి, 5 సంవత్సరాల మాస్టర్స్ కోర్సుకు వచ్చినవాళ్లే. వాళ్లు రకరకాల రాష్ట్రాలనించీ, వేరువేరు కుటుంబాలనించీ, వచ్చినవాళ్లు. యూనివర్సిటీలో, వాళ్ల సంఖ్యలు నూటికి: ఎస్సీలు?15 ఎస్టీలు?8, ఓబీసీలు?27, ఓసీలు ?50. వాళ్లలో దాదాపు సగం మంది ఇంగ్లీషు మీడియంలోనూ, మిగతా సగం ప్రాంతీయ భాషల మీడియంలలోనూ చదువుకున్నవారు. ఇంగ్లీషు మీడియం చదువుకున్న వారిలో కూడా, ఇంగ్లీషు అంతగా రానివారే ఎక్కువమంది. అందువల్ల, నేను సగం ఇంగ్లీషులోనూ, కొంత హిందీ?ఉర్దూలోనూ పాఠాలు చెప్పేవాణ్ని. యూనివర్సిటీ నిబంధనల ప్రకారం సోషియాలజీ పాఠాలూ, పరీక్షలూ ఇంగ్లీషులోనే జరగాలి. కానీ, నేను విద్యార్థుల పరిస్థితి అర్థం చేసుకుని, ఆ నిబంధనను పాటించలేదు. ప్రతి పాఠానికీ సంబంధించి, కొన్ని ముఖ్యమైన పాయింట్లను, నిర్వచనాల రూపంలోనూ, క్లుప్తమైన వివరణల రూపంలోనూ, నేనే టైప్ చేసి, యూనివర్సిటీ ఆఫీసు ద్వారా ప్రింటవుట్లు తీయించి, స్పైరల్ బైండింగు చేయించి, క్లాసులో ఎంతమంది వుంటే అంతమందికీ ఒక్కో హ్యాండవుట్ల పుస్తకం లైబ్రరీ వాళ్లు ఇచ్చే ఏర్పాటు చేశాను. పరీక్షా పత్రాలు ఇంగ్లీషులోనే ఉండేవి. పది ప్రశ్నలు ఇచ్చి, వాళ్లకు నచ్చిన 5 ప్రశ్నలకు జవాబులు రాయమనేవాణ్ని. ఆ పది ప్రశ్నలూ పదిరోజులముందే బహిరంగంగాఅందరికీ ఇచ్చేసే వాణ్ని. జవాబులు, వీలైనంత వరకూ ఇంగ్లీషులోనే రాయమనేవాణ్ని. ఇంగ్లీషులో స్పెల్లింగు తప్పులూ, గ్రామరు తప్పులూ వున్నా, మార్కులు 'కట్' చెయ్యననే వాణ్ని. ఎందుకంటే, నాది ఇంగ్లీషు కోర్సు కాదు కాబట్టి. విషయం అర్థం అయిందా లేదా అనేది ముఖ్యం గానీ, ఇంగ్లీషు భాషా సామర్థ్యం ముఖ్యం కాదని చెప్పేవాణ్ని. పోనీ, సగం ఇంగ్లీషులో, సగం వారి భాషలో, రాయమనే వాణ్ని. అక్కడక్కడా, కొన్ని ప్రశ్నల జవాబులు కొందరు తెలుగులో గానీ, కొందరు హిందీలో గానీ రాసినప్పుడు, ఆ పేపర్ల విషయంలో నాకు ఇబ్బంది రాలేదు. ఆ భాషలు నాకు తెలుసు కాబట్టి. సగం ఇంగ్లీషులో, సగం ఉర్దూ లిపిలో కొద్దిమంది రాస్తే, వాటిని ఉర్దూ తెలిసిన వారితో చదివించుకుని పేపర్లు దిద్దేవాణ్ని. ఒక సెమిస్టరులో, రెండు ఇంటర్నల్ పరీక్షలకు 20 చొప్పున, రెండు 20లు, 40 మార్కులుండేవి. సెమిస్టర్ చివరి పరీక్షకు 60 మార్కులుండేవి. మొత్తం 100కి. ఇంటర్నల్ పరీక్షలకు కూడా, ఏ టాపిక్కుల్లోనైతే నేను ప్రశ్నలు అడుగుతానో, వాటిని కూడా ముందే ఇచ్చేవాణ్ని. ఒక ఇంటర్నల్ పరీక్షలో మాత్రం, నేను అడిగే ప్రశ్నలకు నోటి మాటలతో ('ఓరల్'గా)జవాబు చెప్పాలి. బట్టీ కొట్టినట్టు చెప్పకూడదు. కావాలంటే, నేను ఇచ్చిన లెక్చర్ నోట్స్ తెరిచి, చూసి, చదివి, దాని అర్థం చెప్పాలి. ఇలా సాగింది నా బోధనా, పరీక్షల నిర్వహణ. ఏ సంవత్సరంలోనూ విద్యార్థులు (కంటిచూపు లేని విద్యార్థులతో సహా) ఎవ్వరూ అభ్యంతరపెట్టలేదు. అసంతృప్తి చెందలేదు. ఒక్కసారి మాత్రం, ఒక కుర్రాడు, 5 ప్రశ్నలకూ, 5 చీటీలు తెచ్చుకుని, చూసి రాస్తున్నాడు. అది చూసి, "నువ్వు ఇలా చెయ్యడం చాలా తప్పు. నమ్మక ద్రోహం. నేను సిలబస్‌లో ప్రతి పాఠమూ వీలైనంత వివరంగానే చెప్పాను గదా? లెక్చర్ నోట్స్ కూడా ఇచ్చాను గదా? ముందుగానే ప్రశ్నలుకూడా ఇచ్చాను గదా? నువ్వు ఇలా చెయ్యడం నేను ఒప్పుకోను. నువ్వు నన్ను మోసం చేశావు. నువ్వు పరీక్ష రాయడం ఆపేసి, పేపరు ఇచ్చి వెళ్లిపో. నీకు మళ్లీ తర్వాత, సప్లిమెంటరీ పరీక్ష పెడతాను కావాలంటే" అని పంపించేశాను. అప్పుడా కుర్రాడు, నవ్వుకుంటూ, పేపరు ఇచ్చేసి వెళ్లిపోయాడు. ఏ అఘాయిత్యమూ చేసుకోలేదు. పోలీసు పరీక్షకు ప్రిపేర్ అవుతున్నానని చెప్పాడు అప్పట్లో. ఇది జరిగి దాదాపు పదిహేనేళ్ల పైనే అయింది. ఇప్పుడేమి చేస్తున్నాడో! అమలులో ఉన్న ఈ పరీక్షల పద్ధతికి, నేను ఎప్పట్నించో వ్యతిరేకం. వీలున్నచోటల్లా, దాన్ని అతిక్రమించాను. అది నేరం అనుకోవడం లేదు. నాకీ అభిప్రాయాలు కలగడానికి కారణం ఇద్దరు. ఒకటి, చలంగారు. రెండు మావో. వాళ్లిద్దరి మాటలూ చెప్పి ముగిస్తాను. "కుర్రాళ్లు పరీక్షలు రాస్తూ వుంటే, కావలి కూచున్నాను. ఈ పరీక్షలు రాసేవారికి మార్కులు వేయడం ఎక్కువ బాధో, లేక వీళ్లు రాస్తూ వుండగా కావలి కాయడం ఎక్కువ బాధో నిర్ణయించుకోలేకుండా వున్నాను. ఈ కావలి కాయడంలోని ఈ అనుమానంలో నైతిక నీచత్వం స్ఫురిస్తుంది. 'మీరు దొంగలు. మీకు నీతి లేదు. నేను చాలా నీతిమంతుణ్ని. మీ దొంగతనాలు పట్టి చీల్చేందుకు ఇక్కడ కూచున్నాను' అంటున్నట్టుంటుంది. వాళ్లు తలెత్తి నా వంక చూసి, మళ్లీ తలలు వొంచి రాస్తూ వుంటే, అక్కడ కూచోవడం సిగ్గేస్తుంది."

# అఖిల భారత 36వ రైతు మహాసభలను జయప్రదం చేయండి

### రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి : సీపీఎం మండల కార్యదర్శి చంద్రమౌళి

నాంపల్లి, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 29 : నల్లగొండ జిల్లా కేంద్రంలో నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించనున్న అఖిల భారత 36వ రైతు సంఘం జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి పిలుపునిచ్చారు. మంగళవారం నాంపల్లి మండల కేంద్రంలో రైతులు, వ్యాపారులకు కరపత్రాలు పంపిణీ చేస్తూ మహాసభల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన రైతు సంఘం జాతీయ నాయకులు, కేంద్ర కమిటీ సభ్యులు, ప్రతినిధులు ఈ మహాసభలకు హాజరవుతారని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, పంటలకు గిట్టుబాటు ధరలు, నాణ్యమైన ఎరువుల సరఫరా, వ్యవసాయ రంగంపై ప్రభుత్వాల విధానాలపై మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు. నవంబర్ 15న లక్ష మంది రైతులతో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. నాంపల్లి ప్రాంతంలోని లక్ష్మీనాపురం రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు, గ్రామాలకు తాగునీరు అందించాలని నాయకులు డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న భారత్?అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం రైతాంగానికి నష్టం కలిగించే ప్రమాదం ఉందని, విద్యుత్ సంస్కరణల బిల్లు వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపుతుందని చంద్రమౌళి పేర్కొన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా రైతులను ఐక్యం చేసి ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు. ఢిల్లీలో రైతులు ఏడాది పాటు నిర్వహించిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన లిఖితపూర్వక హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వాలు స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కొమ్ము లక్ష్మయ్య, కామిశెట్టి యాదయ్య, కామిశెట్టి శ్రీకాంత్, కోటిరెడ్డి, మోహన్‌రెడ్డి, చలమల అశోక్‌రెడ్డి, వీ. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా కరాటే పోటీలలో గౌతం హవా

### కరాటే, ఫైటింగ్ లో గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్ సాధించిన గౌతమ్

జ్యోతి ప్రభంజనం, వరంగల్, సెప్టెంబర్ 29:ముంబైలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్నేషనల్ పెప్సికో కరాటి ఛాంపియన్షిప్ లో ఉమ్మడి వరంగల్ యూ ?13 విభాగంలో అదే జిల్లాలోని ఏసి రెడ్డి నగర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న ఆకారపు గౌతమ్ (బ్లాక్ బెల్ట్)కు కరాటా లో గోల్డ్ మెడల్, ఫైటింగ్ లో సిల్వర్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా గౌతమ్ తండ్రి ఆకారపు కరుణాకర్ మాట్లాడుతూ ముంబైలో జరిగిన కరాటే పోటీల్లో గెలుపొంది గోల్డ్ మెడల్, సిల్వర్ మోడల్ సాధించినందుకు సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కరాటే పోటీల్లో పాల్గొని గెలుపొందిన గౌతమ్ ను పలువురు అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా కరాటే చీఫ్ హస్సేన్ మహమ్మద్, ఇస్మాయిల్, తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ ఊరుగొండ చంద్రశేఖర్, తుమ్మల పరమేశ్వరి శివ, షోటోకన్, కరాటే అకాడమి చీఫ్ నూనె శివకుమార్ తదితరులు గౌతం అభినందనలు తెలిపారు.



# శరవేగంగా షూటింగ్ పూర్తి చేసుకుంటున్న 'మన బంధం' షార్ట్ ఫిల్మ్

### నూతన నటీనటులతో యువ దర్శకుడు వడ్డె రాఘవేందర్ తెరకెక్కింపు



హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 29:కుటుంబ బంధాలు, ప్రేమ, ఆస్తి తగాదాలు, మానవ సంబంధాల నేపథ్యంలో తెరకెక్కుతున్న మన బంధం షార్ట్ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. యువ దర్శకుడు వడ్డె రాఘవేందర్ నూతన నటీనటులను పరిచయం చేస్తూ ఈ షార్ట్ ఫిల్మ్‌ను నిర్మిస్తున్నారు. ప్రేమ వివాహాల విషయంలో తల్లిదండ్రులను సైతం ఎదిరించే పరిస్థితులు, ఆస్తి కోసం కుటుంబ సభ్యుల మధ్య చోటుచేసుకునే గొడవలు, దాడులు?ప్రతిదాడులు, చివరకు ప్రాణ నష్టాలకు దారితీసి కుటుంబాలను చిన్నాభిన్నం చేస్తున్న ఘటనలు సమాజంలో అక్కడక్కడా పునరావృతమవుతున్నాయి. ఇలాంటి సామాజిక వాస్తవాలను కళ్లకు కట్టినట్లు చూపించే ప్రయత్నమే మన బంధం' షార్ట్ ఫిల్మ్ అని చిత్ర బృందం తెలిపింది. పేరుకు తగ్గట్టుగానే కుటుంబ బంధాల విలువను, బంధాల మధ్య ఏర్పడే మనస్పర్థలను ఈ చిత్రంలో చూపించనున్నట్లు దర్శకుడు వడ్డె రాఘవేందర్ తెలిపారు. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా కథ, కథనం ఉంటాయని పేర్కొన్నారు. ఈ షార్ట్ ఫిల్మ్‌లోని పాత్రలు కథకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ప్రేమ కోసం కన్న తండ్రులను, అన్నలను ఎదిరించే కుమార్తె, ఆస్తి కోసం కుటుంబాన్ని రోడ్డున పడేసే చిన్న కుమారుడు, కుటుంబ పరువు?ప్రతిష్ఠల కోసం పరితపించే పెద్ద కుమారుడు, కుటుంబ తగాదాలను పరిష్కరించేందుకు ప్రయత్నించే గ్రామ ప్రథమ పౌరుడు సర్పంచ్ వంటి పాత్రల చుట్టూ కథ సాగుతుంది. అలాగే చెల్లి, తమ్ముడు చేస్తున్న పనుల కారణంగా ఊరిలో కుటుంబానికి విలువ లేకుండా పోయిందని, కుటుంబం నడిరోడ్డున పడిపోయిందని ఆవేదన చెందే ఇంటి పెద్ద కొడుకు పాత్ర కూడా ప్రేక్షకులను ఆలోచింపజేసేలా ఉంటుందని దర్శకుడు తెలిపారు. నూతన నటీనటులను ప్రోత్సహించడమే తన ప్రధాన ఉద్దేశమని వడ్డె రాఘవేందర్ అన్నారు. నటనపై ఆసక్తి ఉండి అవకాశాల కోసం ఎదురుచూస్తున్న ప్రతిభావంతులకు తన చిత్రాల్లో తప్పకుండా అవకాశాలు కల్పిస్తానని తెలిపారు. 'మన బంధం'లో నటిస్తున్న వారంతా కొత్తవారే అయినప్పటికీ అద్భుతంగా నటిస్తూ తమ పాత్రలకు ప్రాణం పోస్తున్నారని ప్రశంసించారు. ప్రస్తుతం షూటింగ్ చివర దశలో శరవేగంగా కొనసాగుతోందని, ఈ దసరా పండుగకు 'మన బంధం' షార్ట్ ఫిల్మ్‌ను విడుదల చేయనున్నట్లు దర్శకుడు వెల్లడించారు. కుటుంబ బంధాల విలువను చాటిచెప్పే ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా చూసి ఆదరించాలని ఆయన కోరారు.



# ఒక్క చూపు కోసం

ఒకే ఒక్క చూపు కోసం
నేను రోజులు తరబడి తపిస్తుంటాను,
నీ జ్ఞాపకమే నా కళ్లకు నిద్రను దూరం చేస్తుంది,



నీ రూపమే నా ఒంటరితనానికి తోడవుతుంది.
నిన్ను రోజూ చూసేవాళ్లు
నీ నవ్వును నిత్యం వినేవాళ్లు,
నీ అడుగుల చప్పుడును ప్రతిరోజూ వింటూ
నీ సమీపాన్ని ఊపిరిలా అనుభవించేవాళ్లు,
ఎంత అదృష్టవంతులో అనిపిస్తుంది.
వాళ్లకు నువ్వు ఒక మనిషివి,
నాకు మాత్రం నువ్వు ఒక అందమైన ఎదురుచూపువి,
వాళ్లకు నీ చూపు సహజమైన ఉదయమైతే,
నాకు మాత్రం అది పండుగైన క్షణం.
వాళ్లు నిన్ను చూసి వెళ్లిపోతారు,
నేను నిన్ను చూడకుండానే రోజును గడుపుతాను,
వాళ్లు నీ మాటలను విని మరిచిపోతారు,
నేను నీ ఒక్క మాట కోసం జీవితమంతా దాచుకుంటాను.
వాళ్ల పక్కన నువ్వు ఉండటం సాధారణం,
నా దూరంలో నువ్వు ఉండటం ఒక శిక్ష,
నీ దగ్గరగా ఉన్నవారిని చూసిన ప్రతిసారీ
నా అదృష్టం నన్నే ప్రశ్నిస్తుంది.
ఒక్కసారి నన్ను చూసి నవ్వితే చాలు,
ఆ క్షణాన్నే నా జీవితమంతా జ్ఞాపకంగా మోస్తాను,
ఎందుకంటే నిన్ను పొందడం నా కోరిక కాదు,
ఒక్కసారి అయినా నీ చూపులో నన్ను
చూసుకోవడమే నా తపన.

రచన : ఆర్.కె.రెడ్డిగోగులపల్లి, నెల్లూరు జిల్లా

# జీవితం ఒక శిల్పం

ఓర్చుకోవడం తెలిసిన మనసుతు
ఫానులోనూ నిలిచే వృక్షమవుతుంది నేర్చుకోవడం తెలిసిన మనసు
ప్రతి గాయాన్నీ పాఠంగా మార్చుకుంటుంది
సర్దుకోవడం తెలిసిన మనసు విరిగిన కొమ్మలతోనూ నీడనిస్తుంది
సరిదిద్దుకోవడం తెలిసిన మనసు
తన తప్పులనే మెట్లుగా చేసుకుంటుంది
జీవితం ఎప్పుడూమనకు నచ్చిన ఆకారంలో రాదు
శిల్పి చేతిలోని రాయి లాంటిదే
జీవితంఉలి దెబ్బలే దానికి అందాన్ని ఇస్తాయి
కష్టాలు వచ్చాయని కుంగిపోకు అవి నీలోని రూపాన్ని చెక్కే దెబ్బలు



కన్నీళ్లు వచ్చాయని ఓడిపోయాననుకోకు
అవి మనసులోని మలినాలను కడిగే వానలు
నష్టాలు ఎదురయ్యాయని బాధపడకు
అవి విలువైనదేదో నేర్పే గురువులు
మనుషులు మారారని ఆశ్చర్యపడకు
మార్పులోనే జీవితపు నిజం దాగి ఉంటుంది
అన్నీ మనకు అనుకూలంగా ఉండవు
అనుకూలంగా మార్చుకోవడమే జీవన కళ
ఓర్పు ఉంటే బాధ కూడా చిన్నదవుతుంది
అవగాహన ఉంటే సమస్య కూడా మార్గమవుతుంది
సర్దుకుపోతే బంధాలు నిలుస్తాయిసరిదిద్దుకుంటే మనిషి ఎదుగుతాడు
నేర్చుకుంటే ప్రతి ఓటమి విజయానికి విత్తనమవుతుంది
ఇవి తెలిసినవాళ్లకు జీవితం
ఎప్పుడూ అందమైన శిల్పంలా కనిపిస్తుంది
ఆనందం బయట దొరికేది కాదు
మనసును మలచుకున్నప్పుడే జీవితం పండుగవుతుంది.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు. చరవాణి : 9866179385

# సింగరేణి గుడిసెల్లో సినిమా షూటింగ్ సందడి

### శరవేగంగా నూతన చిత్రం చిత్రీకరణ

హైదరాబాద్, సెప్టెంబర్ 29 (జ్యోతి ప్రభంజనం) నూతన చిత్రం షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. హైదరాబాద్‌లోని సింగరేణి గుడిసెల ప్రాంతం ప్రస్తుతం సినిమా షూటింగ్‌లతో సందడిగా మారింది.సహజమైన పరిసరాలు, అక్కడి వాతావరణం సినిమా చిత్రీకరణకు అనుకూలంగా ఉండటంతో పలువురు దర్శకులు ఈ ప్రాంతాన్ని షూటింగ్‌లకు ఎంచుకుంటున్నారు. దీంతో తరచూ సినిమా షూటింగ్‌లు జరుగుతూ సింగరేణి గుడిసెల ప్రాంతం సినీ సందడితో కళకళలాడుతోంది.తాజా చిత్రానికి రుద్ర దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తుండగా, రాజు సినిమాటోగ్రాఫర్‌గా వ్యవహరిస్తున్నారు. ఆర్ట్ డైరెక్టర్‌గా విష్ణువర్ధన్, నిర్మాతగా నిహారిక కొణిదెల వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ సింగరేణి గుడిసెల ప్రాంతంలో కొనసాగుతోంది. సినిమా షూటింగ్‌తో స్థానికంగా సందడి నెలకొంది.



# మాధవ్ నగర్‌లో సైబర్ అవగాహన కార్యక్రమం

సైదాబాద్, సెప్టెంబర్ 29/జ్యోతి ప్రభంజనం:సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మాధవ్ నగర్ కమ్యూనిటీ హాల్‌లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు.సాయి ఎన్క్లేవ్, సింగరేణి కాలనీ, మాధవ్ నగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింక్‌ల పట్ల జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు.ఆన్‌లైన్ మోసాలకు గురికాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత వివరాలు, బ్యాంకు ఖాతా సమాచారం, ఓటీపీ, పాస్‌వర్డ్ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు.



# పోషకాహార లోపాలను సరి చేయాలి

మోతె పోషకాహర లోపాలు లేకుండా అవగాహన తొ ప్రతి ఒక్కరు సరి చేసుకోవాలని సి డి పి ఒ శ్రీజ అన్నారు మంగళవారం మండల కేంద్రంలో రైతు వేదిక లో ఏర్పాటు చేసిన 9వ పోషణ మాసం సందర్భంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తదితర ఆరోగ్యపరంగా అవసరమైన వర్గాలకు పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని చెప్పారు గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు పోషకాహార లోపం వల్ల కలిగే సమస్యలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహార కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు డాక్టర్ భవాని ఆరోగ్య పరిరక్షణ, సమతుల్య ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోషకాహారంతో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు ఎక్స్‌టెన్షన్ అధికారులు జ్యోతి, లక్ష్మి పాల్గొని అంగన్‌వాడీ టీచర్ల బాధ్యతలపై మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించడం, వారి ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడం, పిల్లలలో ప్రాథమిక విద్యా నైపుణ్యాలను పెంపొందించడం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి బాధ్యతలను అంగన్‌వాడీ టీచర్లు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు అనంతరం సీమంతం, అక్షరాభ్యాసం కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమం లొ సర్పంచ్ డి అనురాధ అంగన్‌వాడీ టీచర్లు డి పద్మ పార్వతి హిరణ్మయి సుజిత సావిత్రి బాలింతలు తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన ఎక్సైజ్ సీ.ఐ



జ్యోతి ప్రభంజనం, గుర్రంపోడ్,సెప్టెంబర్ 29:గుర్రంపోడు మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం

ద మిషన్ వ్యవస్థాపకులు, కొన్ని వేల మంది నిరుద్యోగుల జీవితాలలో వెలుగు నింపిన ఎక్సైజ్ సీ.ఐ ఏడుకొండలు సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని విద్యార్థులకు చదువు ప్రాముఖ్యత,క్రమశిక్షణ,ఉన్నత శిఖరాలను చేరుకోవడానికి ఏ విధంగా శ్రమించాలి, తల్లిదండ్రుల శ్రమ మరియు రాజ్యాంగం పట్ల నిబద్ధత గురించి అవగాహన కలిగించారు.కస్తూర్బా గాంధీ విద్యాలయం బాలికలకు విజ్ఞానాన్ని అందించే మంచి విషయాలు చెప్పడం తనకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఎక్సైజ్ సీ.ఐ ఏడుకొండలు సార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ ఆంజనేయులు, పాఠశాల ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ, బోధనా సిబ్బంది క్రాంతి,కావ్య, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రసవం వేళ ఊపిరి కష్టమైనా.. తల్లీబిడ్డను కాపాడిన వైద్యులు

### పోలియో, వెన్నెముక వంకర, ఊపిరితిత్తుల వ్యాధి, పల్మనరీ హైపర్ టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి సురక్షిత ప్రసవం

కోదాడ,సెప్టెంబర్ 29: తీవ్రమైన ఊపిరితిత్తుల సమస్యలు, పల్మనరీ





హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్న 37 ఏళ్ల గర్భిణికి మలక్‌పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా ప్రసవం నిర్వహించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జోష్ణ మాట్లాడారు. చిన్ననాటి నుంచి పోలియోతో పాటు కైఫోస్కోలియోసిస్, రిస్ట్రిక్టివ్ లంగ్ డిసీజ్, టైప్-2 రెస్పిరేటరీ ఫెయిల్యూర్‌తో బాధపడుతున్న ఆమె 34 వారాల 4 రోజుల గర్భంతో తీవ్రమైన శ్వాస సమస్యతో ఆసుపత్రిలో చేరారు. వైద్యులు ఐసీయూలో ఉంచి బిపాప్ శ్వాస సహాయం అందిస్తూ నిరంతరం పర్యవేక్షించారు.పల్మనాలజీ, కార్డియాలజీ, గైనకాలజీ, అనస్థీషియా, నియోనాటాలజీ నిపుణుల సమన్వయంతో చికిత్స అందించి రీజినల్ అనస్థీషియాతో సిజేరియన్ నిర్వహించారు. 2.2 కిలోల బరువున్న మగ శిశువు సురక్షితంగా జన్మించాడు. ప్రసవం అనంతరం తల్లికి ఐసీయూలో బిపాప్ కొనసాగించి ఆరోగ్యం మెరుగుపడిన తర్వాత డిశ్చార్జి చేశారు. క్లిష్టమైన హైరిస్క్ గర్భధారణను బహుళ విభాగాల వైద్యుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు ఆసుపత్రి యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ లు రామకృష్ణ, యుగంధర్ బట్టు మేనేజింగ్ డైరెక్టర్ వాసు కిరణ్ రెడ్డి, వెంకటరత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో ఘనంగా కోట పవన్ కుమార్ జన్మదిన వేడుకలు

జ్యోతి ప్రభంజనం, రాజేంద్ర నగర్,ప్రతినిధి, సెప్టెంబర్ 29, మైలార్ దేవ్‌పల్లి:కాటేదాన్ డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్ నవోదయ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కోట పవన్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సమక్షంలో పవన్ కుమార్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పవన్ కుమార్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎన్. ధనంజయ, టి. ప్రేమ్ గౌడ్, యంజాల మహేష్, రాజ్, అనిల్, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీరన్న దేవాలయాన్ని పరిశీలించిన పోలీస్, రెవెన్యూ, ఎండోమెంట్ అధికారులు

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 29/జ్యోతి ప్రభంజనం:చింతల్‌మెట్ ఉప్పర్‌పల్లిలోని శ్రీ హస్తాల వీరన్న దేవాలయం వద్ద గుండం ప్రాంతంలో జరుగుతున్నట్లు పేర్కొన్న అక్రమ నిర్మాణ పనులను నిలిపివేయాలని కోరుతూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో అధికారులు మంగళవారం దేవాలయాన్ని పరిశీలించారు.ఉదయం 11 గంటల సమయంలో రాజేంద్రనగర్ ఎంఆర్ఓ రాములు, అత్తాపూర్ సీఐ సీతయ్య, హైడ్రా సీఐ సైదులు, ఎండోమెంట్ ఈఓ రామదేవి తదితర అధికారులు దేవాలయ ప్రాంగణానికి చేరుకుని నిర్మాణ పనులను పరిశీలించారు. గతంలో ఎంఆర్ఓ, అత్తాపూర్ పోలీస్ అధికారులు, ఎండోమెంట్ అధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ?గోషామహల్ జిల్లా ఇన్‌చార్జి వై. శ్రీధర్, వనపర్తి జిల్లా ఇన్‌చార్జి బొక్క బాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు ఎస్. విఠల్, వెంకట్‌రెడ్డి, విక్రమ్‌చారి, శ్రీను, స్థానిక నాయకులు నర్సింగ్ యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# కనగాల అయోధ్యమ్మ చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే

కోదాడ, సెప్టెంబర్ 29: పట్టణ పరిధిలోని తమ్మర బండపాలెం లో స్వర్గీయ కనగాల అయోధ్యమ్మ ఈ మధ్యకాలంలో మృతి చెందారు. వారి నివాసానికి వెళ్లి అయోధ్యమ్మ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి. అనంతరం అయోధ్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నట్లు తెలిపారు. వారి కుటుంబానికి మనోధైర్యాన్ని నింపి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఎమ్మెల్యే వెంట కౌన్సిలర్లు సామినేని రజని నరేష్, వంగూరి గోపి, సుల్తాని సుజాత రాంబాబు, కనగాల రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సోందు, ఫిరోజ్ అయోధ్యమ్మ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.



printed and published by Rapolu Lingaswamy,onbehalf of printed at SMILYS ONLINE 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana Editor: Rapolu Lingaswamy.pone:9908103501, PRGI NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com